05ATP01_05ATP01.qxd 01-09-2025 PM 10:56 Page 1



## విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



విద్యార్థికి బహుమతి అందచేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గత నెల 26న విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డి.గౌసియా మొదటి బహుమతి సాధించింది. దీంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సోమవారం అనంతపురంలోని రెవెన్యూ భవన్‌లో విద్యార్థిని అభినందించారు. అలాగే ముంబయిలో జరగనున్న జాతీయస్థాయి క్విజ్ పోటీల్లో కూడా విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## సీపీఎం నాయకుల ధర్నా



సచివాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

పుట్లూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సైడ్ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక సచివాలయం ముందు సోమవారం సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ తక్కళ్లపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీపై సంబంధిత అధికారుల చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. కాలనీలోని తూర్పు పాల్యం పడమటి పాల్యంలో సైడ్ కాలువలు లేక చిన్నపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు కుంటలను తలపిస్తుందన్నారు. ఈ వర్షాకాలం దోమ కాటు వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం వుందని కావున వెంటనే ఎస్‌సి కాలనీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేసి మురికి నీరు నిలబడకుండా చేయాన్నారు. అలాగే ప్రభుత్వం నిర్మించిన నీటి ట్యాంకులు వృధాగా వున్నాయని ట్యాంకు పక్కలో వున్న బోరు మరమ్మత్తులు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులకు నీరు అందించాలన్నారు. కాలనీ వ్యాప్తంగా వీధిలైట్లు లేక చీకటి పడిందంటే కాలనీవాసులు ఇండ్లలో నుండి బయటికి రావాలంటే భయభ్రాంతులు చెందుతున్నారన్నారు. కాలనీ వ్యాప్తంగా ఎక్కడ చూసినా కంపచెట్లు ఏపుగా పెరిగి విషపురుగులు తిరుగుతుండడంతో చీకటి పడితే కాలనీ వాసులు బయటకు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే వీధిలైట్లు బిగించి కాలనీలో వున్న కంపచెట్లు తొలగించి కాలనీవాసులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటశివ, ఓబులపతి, నడిపి నారాయణ, వెంకటేష్, పాండు, నాగరాజు, ప్రభాకర్, నారాయణ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణలతను పరామర్శించిన శైలజానాథ్



పేరం స్వర్ణలతను పరామర్శిస్తున్న శైలజానాథ్

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

హైదరాబాద్‌లో బ్రెయిన్ సర్జరీ చేయించుకుని తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతను మాజీ మంత్రి, శింగనమల వైసిపి సమన్వయకర్త డాక్టర్ సాకె శైలజానాథ్ పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అయన వెంట సాకే డాక్టర్ రుత్విక్, బండపల్లి ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి నీలం భాస్కర్, వైసిపి నాయకులు వున్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

పుట్లూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సావిత్రమ్మ

మండలంలోని చిన్నమల్లేపల్లి గ్రామంలో భూవివాదం కారణంగా భూమిరెడ్డి సావిత్రమ్మ అనే మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. భూమిరెడ్డి సావిత్రమ్మ గరుగుచింతలపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 72లో దాదాపు 32 సంవత్సరాలుగా 5.93 ఎకరాల భూమిని సాగుచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఇదే గ్రామానికి చెందిన కులంధర్‌రెడి, వెంకటనారాయణరెడ్డి అనే వ్యక్తులు ఆ భూమి తమదని, తాము కొనుగోలు చేసిన ఆధారాలు వున్నాయని చెబుతూ తగాదా సృష్టిస్తున్నారని ఈ భూమి వివాదంపై ఇరు వర్గాలు రెవెన్యూ అధికారుల ముందుకు వెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. సోమవారం కులంధర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి ట్రాక్టర్‌తో ఆ భూమిలోకి వెళ్లి సేద్యం చేయడం ప్రారంభించారు. దీనిని భూమిరెడ్డి సావిత్రమ్మ కుటుంబ సభ్యులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా వారు పట్టించుకోలేదు. ఈ పరిణామంతో మనస్తాపానికి లోనైన సావిత్రమ్మ తన ఇంటికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను వైద్యపరీక్షల నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఫిర్యాదు ఇవ్వలేదని సిఐ సత్యబాబు తెలిపారు.

## పుడమి అగ్రి మార్ట్‌ను తనిఖీ చేసిన తహశీల్దార్

యల్లనూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్ రాము

మండల కేంద్రంలోని పుడమి అగ్రి మార్ట్‌ను సోమవారం తహశీల్దార్ రాము, మండల ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి ఎం.మధుకుమార్ కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా యూరియా నిల్వలపై తనిఖీ చేశారు. అలాగే స్టాక్ రికార్డు, సేల్స్ రికార్డుతో పాటు గోడౌను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులను ఎంఆర్‌పి కంటే అధిక ధరకు అమ్మకూడదని అధికారులు తెలియచేశారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

పెద్దపప్పూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారిని ప్రత్యేక ంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వర్థానికి తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

## నాశిరకం మొక్కజొన్న విత్తనాన్ని సీజ్ చేసిన ఏడిఏ



షాపు యజమానితో మాట్లాడుతున్న ఏడిఏ రవి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మధు సాయి ట్రేడర్స్ దుకాణంలో నాశిరకం మొక్కజొన్న విత్తన స్టాక్‌ను ఏడిఏ రవి సోమవారం సీజ్ చేశారు. కడప జిల్లాకు చెందిన రైతులు ఈ దుకాణంలో కొన్ని మొక్కజొన్న హైబ్రిడ్ రకాలను కొనుగోలు చేయడం జరిగిందని వాటిని పొలంలో వేసిన తరువాత దాదాపు 90 రోజులు కావస్తున్నా మొక్కజొన్న కంకికి విత్తనాలు నిండుగా రాలేదని అక్కడక్కడ మాత్రమే వచ్చాయని మాకు నాసిరకం మొక్కజొన్న విత్తనాలు ఇచ్చారని రైతులు ఏడిఏకు విన్నవించడం జరిగింది. దీంతో మధు సాయి ట్రేడర్స్ దుకాణానికి ఏడిఏ వెళ్లి ఆ రకం సంబంధించిన స్టాకును అమ్మకుండా నిలిపివేశారు. అలాగే పూర్తిగా విచారించిన తరువాత ఆ కంపెనీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడిఏ తెలియచేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

పుట్లూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 98 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, మానుకిందోళ్ల వెంకటేష్, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ ధర మేరకు పరిహారం ఇవ్వాలి



తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న రోడ్డు విస్తరణ బాధితులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

సబ్ రిజిస్ట్రార్ ధర మేరకు పరిహారం చెల్లించాలని 716జీ విస్తరణలో భాగంగా భూనిర్వాసితులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వీరికి ఆర్పీపి నాయకులు మున్నా, రైతు సంఘం నాయకలు రామచంద్ర మద్దతు పలికారు. ఓడిసి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325, 326 నంబర్లలో దాదాపు 80 సెంట్లు భూమి నాలుగు వరసల రహదారి విస్తరణలో కోల్పోతున్నామన్నారు. ఇక్కడ ఎస్ ధర ఎకరం భూమి రూ 86 లక్షలుగా ఉందన్నారు. ఆ మేరకు తమకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కేవలం ఆ భూమిపైన ఆధారపడి జీవించుచున్నామనన్నారు. పోలీస్ స్టేషన్‌కు సమీపంలో అత్యంత విలువ కల్గిన భూమికి ప్రభుత్వం కేవలం సెంటుకు రూ 9 వేలు చెల్లించడం సరికాదన్నారు. మాకు ఎస్ఆర్ ధర మేరకు పరిహారం ఇవ్వాలన్నారు. అలా కాకపోతే తమ కుటుంబ సభ్యులు మొత్తం ఆత్మహత్యకు చేసుకోవాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కనుక సంబంధిత రెవెన్యూ, నేషన్‌ల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతూ తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్‌బాబు, విష్ణువర్ధన్, మణిదీప్, తిప్పమ్మ, పద్మావతి, శివమ్మ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ



పింఛన్ పంపిణీ చేస్తున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టంబర్ 1, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సోమవారం పంపిణీ చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీలో అధికార పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సిగింల్ విండో ఛైర్మెన్లు తుమ్మల మహబూబ్ బాష, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరక్టర్లు నిజాం, మస్తామన్మ, ప్రవీణ, సురేష్, పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్, నియోజకవర్గ బీసి సెల్ కార్యదర్శి ఇడగుట్ట ఆంజనేయులు, ఎస్సీ సెల్ గంగాద్రి, నాయకులు బాలక్రిష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, చన్నకేశవులు, చలపతి, చంశ్రేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, డ్రైవర్ జయచంద్ర, సంగాల శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ అందించారు. అవ్వాతాతలు ఎవరీ మీద ఆధారపకుండా సిఎం చంద్రబాబు నాయుడు ఒకటవ తారీఖునే మీ ఇంటి వద్దకే పింఛన్ అందిస్తారన్నారన్నారు. అందరూ సంతోషంగా జీవించాలని చంద్రబాబును గుర్తంచుకోవాలని కోరారు.

## అర్హులందరికీ పింఛన్ ఇస్తాం



పింఛన్‌ను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టంబర్ 1, ప్రభాతవార్త

అర్హత గల ప్రతి ఒక్కరికీ ఒకటవ తారీఖునే పింఛన్ ఇంటి వద్దే అందిస్తామని మండల ప్రత్యేకాధికారి రామక్రిష్ణ స్పష్టం చేశారు. కొండకమర్ల, డబురువారిపల్లి, శేషయ్యగారిపల్లి, చింతమానుపల్లి, మామిళ్లకుంట్లపల్లిలో, ఎంపిడీఓ శివరాం ప్రసాద్‌రెడ్డి మండల కేంద్రంలో, ఈఓఆర్డీ అంజినప్ప టి కుంట్లపల్లి, వెంకటాపురం, ఇనగళూరు గ్రామాలలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యధా ప్రకారం ఈ నెల కూడా 7617 మంది లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశామన్నారు. అపీల్ చేసుకున్న పింఛన్ దారులకు మరో సారి డాక్టర్ చేత పరీక్షలు చేయించుకునేందుకు ప్రభుత్వం అవకారం కల్పించిదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వికలత్వ శాతం ఉన్నవారికి తప్పక పింఛన్ ఇస్తామన్నారు. ప్రభుత్వం కేవలం బోగస్ పింఛన్‌లను మాత్రేమే తొలగిస్తామని చెప్పిందన్నారు. కార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి శంకర్, నాయకులు నిజాం, సాదిక్‌వలి పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



పెన్షన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో బేరిపల్లి కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోకి ప్రవేశించగానే 16వ వార్డు కౌన్సిలర్ హరిత, వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పూల వర్షం కురిపిస్తూ బాణాసంచాలు కాల్చుతూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌లతో కలిసి లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిఆణీ చేశ్రారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గ్గన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్

మున్సిపల్ పరిధిలోని 1, 2వ వార్డుల్లో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంగరాజు, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, వార్డు ఇన్‌చార్జ్‌లు చింత వెంకటరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలను సబ్సిడిపై పంపిణీ చేయాలి

- చింత శరత్‌కుమార్‌రెడ్డి



శరత్‌కుమార్‌రెడ్డి

కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రైతులకు ప్రత్యామ్నాయంగా చిరు ధాన్యాల పంటలు సాగు చేయడానికి ఉలవలు, సామలు, కొర్రలు, పెసళ్ల వంటి విత్తనాలు సబ్సిడిపై పంపిణీ చేయాలని బిజెపి ఆర్గానిక్ సెల్స్ స్టేట్ కన్వీనర్ చింత శరత్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ పంటపై ఆధారపడి జీవించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారని, సకాలంలో వర్షాలు పడకపోవడంతో ఈ సీజన్‌లో రైతులు వేరుశనగ పంటను సాగు చేయలేదన్నారు. సాంప్రదాయ పంటలకు బదులుగా, తక్కువ నీటితో ఎక్కువ లాభాలు ఇచ్చి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలన్నారు. ఈ పరిస్థితిని దృషట్టిలో ఉంచుకుని రైతుకలు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ చేయాలని ఆయన కోరారు.

## తోటి ఉపాధ్యాయునికి సన్మానం



జరిపిటి రామాంజులును సన్మానిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అమడుగురు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది సోమవారం తమ తోటి ఉపాధ్యాయునిగా పని చేస్తూ డిఎస్‌సిలో ఉద్యోగం సాధించిన జరిపిటి రామాంజులును ఘనంగా సన్మానించారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ పాఠశాలలో ఆదర్శంగా పనిచేస్తున్న రామాంజులుకు ప్రభుత్వ ఉద్యోగం రావడం చాలా సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని పాఠశాల సిబ్బంది నడుచుకుంటామని ఆయన ప్రభుత్వంచే మంచి గుర్తించి పేరు తీసుకురావాలని మాలాంటి విద్యార్థిని విద్యార్థులకు ఆయన స్ఫూర్తి కావాలని విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జంగం శ్రీనివాసులు సతీమణి మంజులవాణి, శిరీష, చంద్ర, పురుషోత్తం, భవాని, నవ్య, వరలక్ష్మి, అరుణ, యశోద, రామాంజులు, జరిపిటి శివ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ ప్రతి ఇంట వెలుగు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

సంపూర్ణ పోషణ ప్రతి ఇంట వెలుగు కావాలని వైద్యాధికారి డాక్టర్ అపర్ణ తెలిపారు. అమడగూరు ఐసిడిఎస్ రెండవ కేంద్రంలో సోమవారం ఆహార మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ పోషక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అపర్ణ, పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుండాలని గర్భవతి అయిన 3 నెలల నుండి మంచి పోషక ఆహార పదార్థాలు తీసుకుంటూ తమ బిడ్డ శ్రేయస్సు ను కోరాలని ముఖ్యంగా పాతకాలపు పద్ధతులను పాటించి తీసుకోవాల్సి న ఆకుకూరలు విటమిన్స్ పదార్థాలు కల్తీ లేని ఆహారాలు తీసుకోవాలని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మునెప్ప, స్పెషల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మండలంలో స్పౌజ్ పెన్షన్లు పంపిణీ



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అమడుగురు మండలం కసంద్రం పంచాయతీలో మంజూరైన స్పౌజ్ పెన్షన్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మునియప్ప మాట్లాడుతూ గతంలో భర్తలకు పెన్షన్లు వస్తున్న సందర్భంగా వారు మరణించిన యెడల వారి పెన్షన్లను వారి భార్యలకు స్పౌజ్ పెన్షన్ల క్రింద మంజూరైనట్లు తెలిపారు. పెన్షన్లు ఆయా గ్రామాల పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సోముశేఖర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, డీలర్ రమణ, మంజుల లక్ష్మన్న, ఇ.రామప్ప, అంజనప్ప, మంజుల, జయమ్మ పాల్గొన్నారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానము



ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లుఆశ్రమంఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమంలోవిద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులుచింతపంటి ఆదినారాయణ రెడ్డి 5వ వర్ధంతిసందర్భంగావారిసతీమణి,లక్ష్మినారాయణమ్మ వారి కుమారులు జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మరియు వారి కుమార్తె ప్రభావతి అల్లుడు శ్రీనివాస రెడ్డి, మనవడు తేజస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీమతి భవాని, సుబ్రహ్మణ్యం, సదాశివ, జగన్నాథ్, లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన సేవలకు ఘన సత్కారం

**-జాతీయస్థాయి విలువిద్య పోటీలకు పోటీ పడేలా తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయునికి**

**-చివరి మజిలీలో "ఆ నలుగురి" పాత్రను అంకిత భావంతో అత్యుత్తమంగా నిర్వర్తిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు**

**-యోగ విద్యతో జిల్లా స్థాయిలో మెరిసిన ఆణిముత్యాలను తయారుచేసిన గురువు గరిడీ శివన్నకు**

యాడికి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవరాయుడును సన్మానిస్తున్న దృశ్యం

యాడికి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మండలంలో విద్య, ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా అంకిత భావంతో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సేవలందిస్తున్న ఉత్తమ సేవా సంఘం సభ్యులకు రాయలచెరువు గ్రామానికి చెందిన రాయల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పసల శ్రీధర్ సేవకుల సేవలను గుర్తించి ప్రత్యేకంగా సన్మానం చేశారు. గతంలో చందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సంజీవరాయుడు విలువిద్య, బాల్ బ్యాడ్మింటన్ షాట్ పుట్, ఖోఖో, పరుగు పందెం తదితర క్రీడల్లో విద్యార్థులకు ఉత్తమ తర్ఫీదునిచ్చి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచేలా ఉత్తమ శిక్షణ ఇవ్వడం ఆయన సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సత్కరించి విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని సేవలకు గాను పదివేల రూపాయలు చెక్కును అందచేశారు. మండల వ్యాప్తంగా కాకుండా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే యోగా పోటీలకు మండలం నుండి విద్యార్థులు పాల్గొనడం వారు విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందడం కేవలం గురువు గరిడీ శివన్న శిక్షణే. యోగ శిక్షకుడు అయిన గరిడి శివన్నను, చివరి మజిలీలో ఆ నలుగురి పాత్రను అంకితభావంతో ఎటువంటి ఫలాపేక్ష లేకుండా కుల మత లింగ వివక్షత తారతమ్యం లేకుండా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు నిర్వర్తిస్తున్న ఉత్తమ సేవలకు ఆ సంఘం అధ్యక్షులు బండారు బాలకృష్ణ, ధ్రువనారాయణను, కుటుంబసభ్యుల చీత్కారాలకులోనైన కొడుకుల ఆదరణకు దూరమైన ముసలివాళ్లకు అక్కున చేర్చుకుంటున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటరాముడులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాశెప్ప, ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు, రాయల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు, శశిధర్, ఆనంద్, బండారు బాల, గ్రామ పెద్దలు శ్రీనివాసులయాదవ్, ఉపాధ్యాయులు రవికుమార్, నాగన్న, మంజులవాణి, శ్రీదేవి, వారిస్, తదితరులు పాల్గొన్నారు.

## వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టంబర్ 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోకి వచ్చి, వెళ్లే వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా సర్వీస్ రోడ్డు వద్ద వేగ నియంత్రికలు ఏర్పాటు చేసేందుకు ఆర్‌అండ్‌బి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని బిజెపి మండల పార్టీ కన్వీనర్ వీరాంజినేయులు సోమవారం తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. అంతే కాకుండా ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆశ్వర్థప ్ప, అంజినప్ప, సురేష్, చలపతి, మేకల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 01-09-2025 PM 10:57 Page 1



## అధికారులతో కళకళలాడిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - సమస్యలు చెప్పుకోవడానికి కూడా ఎగబడిన ప్రజలు



అధికారులతో కళకళలాడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అధికారులతో కళకళలాడుతూ కనిపించింది. దాదాపు అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరు కావడంతో ప్రజలుసైతం తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ఎగబడటం కనిపించింది. ప్రతివారం కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరయ్యేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అప్పుడు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని ప్రజలు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌బాబు, ఏవోబి.రామకృష్ణుడు, హౌసింగ్‌ఏఈ అశ్వర్థ నారాయణ, ఎంఈవోహెచ్.ఈశ్వరప్ప, జీబీసీఏఈఈ షరు ఫ్దీన్, హెచ్‌డ య్ల్యూవో జగన్నాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ కుళ్లాయప్ప, ఆర్టీసీ, ఐసీడీఎస్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులు, కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడండి

### - ప్లకార్డు ప్రదర్శిస్తూ ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూర్‌సాబ్ నిరసన



ప్లకార్డు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్

**ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలో రోజు రోజుకూ అధికమవుతున్న పశువులు, కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం గది ముందు ఆయన ప్లకార్డును ప్రదర్శిస్తూ నిరసన తెలిపి తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్ మాట్లాడుతూ పట్టణంలో పశువులు, కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధుల్లో విచ్చలవిడిగా పశువులు, కుక్కలు, కోతుల సంచరిస్తూ నిత్యం ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయన్నారు. ప్రజలకు అటు ఇంటివద్ద ఇటు బయట రక్షణ లేకుండా పోతోందన్నారు. ఒంటరిగా వెళుతున్న వారిపై దాడులు చేసి గాయపర్చి చేతిలోని వస్తువులను ఎత్తుకెళ్లిపోతున్నాయన్నారు. క్లాక్‌టవర్, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో పశువులు పగలు రాత్రి గుంపులు గుంపులుగా కూర్చొని స్పీడ్ బ్రేకర్లుగా మారడమే కాకుండా ఒక్కసారిగా దాడి చేస్తున్నాయన్నారు. నాలుగైదు రోజుల క్రితం క్లాక్‌టవర్‌వద్ద ఒక ఆవు ఏకంగా 18 మందిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చిందన్నారు. వెలుగులోకి రాని ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని అధికారులు వెంటనే స్పందించి పశువులు, కుక్కలు, కోతుల బెడదను నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ

**అమరాపురం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని సన్న చిన్నకారు రైతులకు కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో సెట్ ట్రీస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రైతులకు ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ చేయనున్నట్లు సీఈఓ నరసింహమూర్తి తెలిపారు. టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు సమక్షంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు 72 మామిడి , మహాగని 40, ఎర్రచందనం18, కొబ్బరి 4 వీటితోపాటు నేరేడు 72, నిమ్మ144 మొక్కలను అందించే కార్యక్రమం ఉందని ఆయన తెలిపారు. ఒక ఎకరా నుండి పది ఎకరాల లోపు భూమి కలిగినరైతులకు మాత్రమే ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. మడకశిర నియోజకవర్గమునకు 50 వేలు మొక్కలు పంపిణీకి అవకాశం ఉన్నట్లు,ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సభ్యత్వం కలిగి ఉన్న రైతులకు మాత్రమే ఉచితంగా పండ్ల మొక్క పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఆర్థిక వనరులు కూడా కంపెనీ ద్వారా అందించే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగభూషణ్ ,టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు తదితరులు పాల్గొన్నారు. పూర్తి సమాచారమునకు ఫోన్ నెంబర్ 70 13699541 ద్వారా సంప్రదించవచ్చున్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**తాడిమర్రి సెప్టెంబర్1(ప్రభాత వార్త)**



ఆత్మహత్య చేసుకున్న తల్లారి నాగరాజు ఫైల్ ఫోటో

మండల పరిధిలోని దాడితోట గ్రామానికి చెందిన తలారి రాజగోపాల్(37) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై ఎస్సై కృష్ణవేణి తెలిపిన వివరాల మేరకు మృతుడు రాజగోపాల్ అదే గ్రామంలో అరటి తోటను కౌలుకు తీసుకొని సాగు చేసే వారని పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపం చెందిన రాజగోపాల్ ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కౌలుకు చేస్తున్న అరటి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే చిల్ల కొండయ్య పల్లి గ్రామంలో గతవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఆర్వేటి నాగరాజు మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ విష్ణు, నరసింహ, అక్బర్ లు పాల్గొన్నారు.

## చంద్రన్న తొలిసారి సీఎం అయ్యి నేటికి 30 ఏళ్లు, మంత్రి సవిత

**సోమందేపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న మంత్రి, మండల నాయకులు

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు మొదటిసారిగా ముఖ్యమంత్రి నేటికి 30 సంవత్సరాలు పూర్తి కావడంతో మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ. ఈసందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు డివి ఆంజనేయులు, భాను కీర్తి, సిద్ధలింగప్ప, వడ్డె సూరి, శ్రీరాములు ,చంద్ర ,మహిళలు కార్యకర్తలు ఉన్నారు

## ఆర్డీటికి ఎఫ్‌సిఆర్‌ఏను కేంద్ర ప్రభుత్వం వెంటనే రెన్యూవల్ చేయాలి




తహసీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెలుతున్న సీపీఐ నాయకులు తదితరులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఆర్డీటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏఫ్ సిఆర్‌ఎను రెన్యూవల్ చేయాలని కోరుతూ సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సోమవారం సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు. ప్రజలు పెద్ద ఎత్తున బత్తలపల్లిలోని ఫెర్రర్ ఘాట్ వద్దకు తరలివచ్చి ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం ఖిఆర్టీటిని కాపాడుకుందాంఆర్డీటిని రక్షించుకుందాంఖి. అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని 40 గ్రామాలకు చెందిన ప్రజలతో కలిసి ప్రజా సంఘాలఖి నాయకులు ఘాట్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలతకు ఆర్టిటి సంస్థ ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ గత 50 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో సేవ చేసిందని కొనియాడారు. ఆర్టీటి సంస్థ లేకపోయి ఉంటే ఎంతో మంది నిరుపేదల జీవితాలు వెలుగులోకి వచ్చి ఉండేవి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్సిఆర్ఏ లైసెన్స్ ను కొనసాగించాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, దళిత హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి సాకే ఓబులేసు, సీపీఐ కార్యకర్త సభ్యులు నాగభూషణ, గంగాదర్, యల్లమ్మ, సాలమ్మ, పుల్లమ్మ, సాకే నారాయణ, రాందాసు. రమీజా. కేశవరెడ్డి. సత్యమయ్య. సత్తెప్ప, ప్రభావతి, ఆర్ సీడీసీ మెంబర్లు కాటమయ్య, లబ్దిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ మంత్రి

**సోమందేపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



రిపోర్టర్ అరుణ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీ

మండలంలోని అరుణ్ కుమార్ నియోజకవర్గం ఎన్ టివి రిపోర్టర్ గా పనిచేస్తుండగా ప్రమాద వశాత్తు యాక్సిడెంట్ జరిగి కాలు దెబ్బతినడం తో ఇంటిలో ఇలాంటి తీసుకుంటున్న సందర్భం గా సోమవారం మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆయన స్వగృహంకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఆమె వెంట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ వేణుగోపాల్, టౌన్ వైసీపీ ఉపాధ్యక్షులు మంజునాథ్ ,మాజీ స్టోర్ డీలర్ బాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన మండల కన్వీనర్

**అమరాపురం సెప్టెంబర్ 1ప్రభాతవార్త**



పింఛన్ల పంపిణీ దృశ్యం

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈ కృష్ణమూర్తి పాల్గొని వృద్ధులకు ప్రభుత్వం అందించే నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రామాంజనేయులు, వీర క్యాతరాయ, సిద్దేశ్వర, ఈశ్వర్, హరీష్ ,అప్పాజీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఘన సన్మానం



సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సోమవారం పాలకవర్గం, మున్సిపల్ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియాలు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిబ్బంది చేసిన సేవలను అభినందించారు. ఈ మేరకు కార్మికులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కమీషనర్ జబ్బార్‌మియా జన్మదిన వేడుకలను కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్, ఆర్‌ఓ సతీష్ కమలాకర్, బాషా, టిపిఎస్ మారుతిప్రసాద్, సిబ్బంది దినేష్‌రెడ్డి, అప్పుస్వామి, పల్లవి, పర్వీన్, నాగార్జున, ఫయాజ్, సతీష్, ప్రవీణ్, జరీనా, మురళి, సుజాత, నెట్టికల్లు, మెప్మా సిఓ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, పింఛన్లు పంపిణీ....



దివ్యాంగుడుకి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త.**

రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం సీఎం చంద్రబాబుకే ఘనత తగ్గుతుందని ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు. సోమవారం మడకశిర మండల పరిధిలోని హారేసముద్రం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు .పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన పంపిణీ చేసే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రతి నెల మడకశిర నియోజకవర్గంలో ఏదో ఒక గ్రామంలో పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు తదితర అన్ని వర్గాల ప్రజలకు పంపిణీ చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి.

**కొత్తచెరువు సెప్టెంబరు 01 ప్రభాతవార్త.**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి దృశ్యం

బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు వెంకటం పల్లి గ్రామానికి వ్యవసాయ పనులకోసం వెలుచుండగా మైలసముద్రం గ్రామ సమీపంలో ఉదయం 407 వాహనం, ఆటోను ఢీకొన్న ఘటనలో మల్లెల లక్ష్మీదేవి, వల్లపు లక్ష్మీనరసమ్మ మృతి చెందగా పలువురు కూలీలుకి తీవ్ర రక్త గాయాలై కొత్త చెరువు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాధిత కుటుంబాల ఇళ్ల దగ్గరకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించి వైద్య ఖర్చులకోసం కొంతమేర ఆర్థిక సహాయం అందజేశారు అన్ని విధాల బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## 6 తులాల బంగారు నగలు రెండు లక్షల నగదు చోరి.....

### తమదైన శైలిలో లోతుగా విచారిస్తున్న పోలీసులు

### లబోదిబోమంటూ బాధితుల ఆవేదన

**గుమ్మఘట్ట సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**



బాధితులను విచారిస్తున్న రూరల్ సిఐ వెంకట రమణ,ఎస్సైలు



చోరికి గురైన అల్మారాను పరిశీలిస్తున్న క్లూస్ టీం



డాగ్ స్క్వాడ్ బృందం ద్వారా తనిఖీ

మండల పరిధిలోని పూలకుంట గ్రామంలో దొంగలు భీభత్సం సృష్టించారు ఆదివారం రాత్రి జరిగిన ఈ చోరీలో అదే గ్రామానికి చెందిన గంగిరెడ్డి ఇంటిలో అర్ధ రాత్రి సమయంలో దొంగలు ఇంటిలో చొరబడి బార్య ఉషారాణి మెడలో ఉన్న బంగారు మాంగల్య చైన్ బీరువాలో ఉన్న మిగతా బంగారు నగలు రెండు లక్షల రూపాయలు నగదు చోరి చేసి పరారయ్యారు చోరి సమయంలో గంగిరెడ్డి ఇంటి బయట నిద్రపోతున్నారు కుమారుడు రఘు ఇంటి పైన పడుకున్నారు తమ్ముడు వాళ్ళ బార్య కూడా పక్కన ఇంట్లో ఉన్నారు వారు కేకలు వేయడంతో ఇంటి నుంచి దుండగులు పరారయ్యారు అదే గ్రామంలో మరొక కుటుంబంలో తలుపులు తెరిచే ప్రయత్నం చేశారు అప్రమత్తమైన కుటుంబికులు తలుపులు తెరిచే లోపు దొంగలు పరారయ్యారు అదే విధంగా రంగ సముద్ర గ్రామంలో ద్విచక్ర వాహనం దొంగిలించి పూలకుంట గ్రామ సమీపంలో పొలంలో వదిలిపోయారు. ఈవిషయంపై రూరల్ సిఐ వెంకట రమణ ఎస్సైలు కణేకల్ సబ్‌ఇన్స్పెక్టర్ నాగమధు బొమ్మనహాల్‌సబ్ ఇన్స్పెక్టర్ నబిరసూల్ హిరేహాల్ సబ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్‌రెడ్డి గుమ్మఘట్ట సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య డాగ్ స్క్వాడ్ క్లూస్‌టీం బృందాలుగా రంగం లోకీ దిగి తనదైనశైలిలో విచారిస్తున్న నేపథ్యంలో డాగ్‌స్క్వాడ్ క్లూస్‌టీం ద్వారా లోతుగా విచారణ చేపట్టారు క్లూస్ ఆధారంగా దుండగులును త్వరలోనే పట్టుకొనే ప్రయత్నం చేస్తున్నామన్నారు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై లోతుగా విచారణ చేపడతామని రూరల్ సిఐ వెంకట రమణ తెలిపారు

## సజావుగా పెన్షన్ల పంపిణీ

**గుత్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ మరియు గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం వివిధ కేటగిరీల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగింది. మున్సిపల్ పరిధిలో కమీషనర్ జబ్బార్ మియా ఆధ్వర్యంలో 4465 మంది లబ్ధిదారులకు 2.32 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో 6099 మంది లబ్ధిదారులకు 2.80 కోట్ల రూపాయల మేర పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. దాదాపు 90 శాతం పైగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కాగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రంపై సీఎం చంద్రబాబుది చెరగని ముద్ర...!

### చంద్రబాబు పాలన దేశానికే ఆదర్శం...!

### సీఎంగా చంద్రబాబు 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు...!

**ధర్మవరం, సెప్టెంబరు 1(ప్రభాతవార్త)**



పరిటాల శ్రీరామ్‌కు కేక్‌ను తినిపిస్తున్న టీడీపీనాయకులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెరగని ముద్ర వేశారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా పదవి చేపట్టి 30 ఏళ్లు పూర్తీ అయిన సందర్భంగా పరిటాలశ్రీరామ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అనంతపురం లోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం సంబరాలు చేసుకున్నారసీ సందర్భంగా పరిటాలశ్రీరామ్ కేక్ కట్ చేసి స్వీట్లను తినిపించుకున్నారు. కంగ్రాట్స్ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. నియోజకవర్గ కార్యకర్తల తరపున పరిటాలశ్రీరామ్ చంద్రబాబునాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ..ఒక సామాన్య రైతు బిడ్డగాపుట్టి విద్యార్థి దశ నుంచే పోరాటాలతో రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లో రాణించడం కష్టంగా ఉన్న ఆ రోజుల్లోనే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒక రోల్ మోడల్గా నిలిచారన్నారు. దీనికి ప్రధానకారణం ఆయన ముందు చూపు, ఆలోచన పరిజ్ఞానం, రాజకీయ చతురతతో పాటు అభివృ ద్ధిపై ఆయనకున్న విజన్ అని పరిటాలశ్రీరామ్ అన్నారు. ఇన్నేళ్లపాటు పార్టీసమర్థవంతంగా నడపటం తోపాటు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారంటే రాష్ట్రంలో ఈ ఘనత భవిష్యత్తులో కూడా ఎవరికీ ఉండదన్నారు. ఆ రోజు హూటెక్ సిటి నుంచి నేటి అమరావతి, పీ 4వరకు ఆయన తీసుకున్న నిర్ణయాల్లో ప్రతిదీ సంచలనమేనన్నారు. విమర్శలు చేసిన నోళ్లు మూతపడేలా ఆయన పాలన సాగించి చూపించారన్నారు.ఆయన విద్యార్థి దశ నుంచి సాగించిన ప్రయాణం మాలాంటి యువతకు ఆదర్శం అన్నారు. చంద్రబాబు మరో పదేళ్లపాటు రాష్ట్రాన్ని ముందుకు నడిపించే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలని పరిటాలశ్రీరామ్ కోరారు.

## పొట్టకూటి కోసం కూలికి వెళుతూ... ప్రాణాలు పోగొట్టుకున్నారు

### -ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి -ఎముకలగుట్టపల్లి జగనన్న కాలనీ వద్ద విద్యుత్ మరమ్మత్తులు చేయాలి -గోరంట్ల తహశీల్దార్‌కు వ్యవసాయ, భవన నిర్మాణ కార్మిక సంఘాలు డిమాండ్

**గోరంట్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి గ్రామానికి చెందిన దాదాపు 15 కుటుంబాలు కొత్తచెరువు మండలంలోని వ్యవసాయ పనులకు ఆటోలో పయనిస్తున్నారు. ఆటో - 407 రెండు వాహనాలు ప్రమాదానికి గురై ఆటోలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన 8 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. వీరందరూ కష్టజీవులు పేదలు దళిత, బడుగులు. పొట్ట కోటి కోసం దూరప్రాంతాలకు పనులకు వెళుతూ అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు అనాధలుగా మారుతున్నాయి. సొంత ఊరిలో ఉపాధి లేక అప్పుల పాలవుతున్నారు. చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని, గాయాల పాలైన క్షతగాత్రులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున పరిహారంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని అదేవిధంగా గోరంట్ల మండలం ఎముకలగుట్టపల్లిలోని జగనన్న కాలనీ వద్ద సుమారు 70 కుటుంబాలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నాయని, విద్యుత్తులైన్ మరమ్మతు (డిపి) వుండడంతో కరెంటు సౌకర్యం లేక పాములు, విషపురుగులు, అడవి జంతువుల మధ్య భయం భయంగా నివాసం వుండలేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీలో ముళ్లపొదలు, కలుపు మొక్కలు విపరీతంగా పెరగడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్న దుస్థితి ఏర్పడబోతోందని పరిష్కార చర్యలు తీసుకోవాలని స్పందన కార్యక్రమంలో రాతపూర్వకంగా వ్యవసాయ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు అధ్యక్షతన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి నరేంద్ర స్పందిస్తూ విద్యుత్తుమండల అధికారితోచరవాణిలో మాట్లాడుతూ వారం రోజుల్లోపు విద్యుత్ మరమ్మత్తులు చేపట్టాలని అదేవిధంగా ముళ్లపొదలు,కంపచెట్లు తక్షణంతొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ (వ్యవసాయ కార్మిక సంఘం) మండల నాయకులు లోకేష్, భాస్కర్, మీసాల ఆంజనేయులు, ప్రదీప్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు...లక్కీని సన్మానించిన రాజీవ్ కాలనీవాసులు

### -వేడుకలకు విరాళం అందచేసి మానవత్వం చాటుకున్న బోయ లక్ష్మినారాయణ.

**గోరంట్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



మండల అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణంలోని రాజీవ్‌కాలనీ యూత్ పిలుపుమేరకు వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని 5 వేల రూపాయలు అందజేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులు అన్నదానం చేయడం జరిగింది. రాజీవ్ కాలనీ యువత, మహిళలు బోయ లక్ష్మినారాయణను శాలువాలలో పాటు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బజంత్రీ శంకర, రాజీవ్‌కాలనీ నరసింహులు, శ్యామ్, నవీన్, అంజి, రాజీవ్‌కాలనీ యువత, మహిళలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి

**గుంతకల్లు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9.30 గంటలకు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కార్యాలయం నుండి పాత బస్టాండ్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వరకు పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## 5వ తేదీ నుండి కరాటే ఉచిత శిక్షణ శిబిరం

**- ప్రముఖ కరాటే మాస్టర్ సి.ఓబుల్‌రావు**

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కరాటే మాస్టర్ సి.ఓబుల్‌రావు

ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 5వ తేదీ నుండి కరాటే ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు కరాటే, కుంగ్ ఫూ 5వ డాన్ సి.ఓబుల్‌రావు సోమవారం తెలిపారు. ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ 10 సంవత్సరాల వయసు దాటిని వారికి ప్రతిరోజూ ఉదయం 6.30 గంటల నుండి 7.30గంటల వరకు గంటపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలన్న ఉద్దేశంతో ప్రతి ఏడాది ఉచిత కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తూ వస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే పాఠశాలలు, కళాశాలల్లో కూడా కరాటే, కుంగ్ ఫూలో విద్యార్థులకు శిక్షణ ఇస్తానన్నారు.

## వేల్పుమడుగు గ్రామ కౌలు రైతు సంఘం కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా దుర్గప్ప, కార్యదర్శిగా విజయ్**

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కమిటీ నూతన బాధ్యులతో కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేశులు

ఉరవకొండ నియోజక వర్గంలోని విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామ కౌలు రైతు సంఘం నూతన కమిటీను ఎన్నుకున్నట్లు సంఘం నియోజక వర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేశులు సోమవారం తెలిపారు. గ్రామంలోని కౌలు రైతులతో నిర్వహించిన సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా దుర్గప్ప, కార్యదర్శిగా విజయ్, ఉపాధ్యక్షులుగా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా ఓబులేష్, కమిటీ సభ్యులుగా సుంకన్న, రామాంజినేయులు, నారాయణస్వామి, రామాంజినేయులు, ఆంజినేయులులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కౌలు రైతులకు సీసీఆర్ కార్డులను అందించాలని, ఇప్పటికే గుర్తింపు కార్డులు పొందిన కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలను అందించాలని, ఈ-క్రాప్‌ను కౌలు రైతు పేరుమీద నమోదుచేసి నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నాగరాజు కుటుంబానికి పీఎంఎస్‌బీవై కింద రూ.2 లక్షల బీమా సాయం

**- మృతుని భార్యకు అందజేసిన యూనియన్ బ్యాంకు అధికారులు**

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



జర్నలిస్టు నాగరాజు భార్య కొత్తపల్లి నీలిమకు పీఎంఎస్‌బీవై చెక్కును అందిస్తున్న దృశ్యం

ఈ ఏడాది మే 25న అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో మరణించిన బూదగవి గ్రామానికి చెందిన హెచ్ఎం టీవీ జర్నలిస్టు బోయ నాగరాజు కుటుంబానికి పీఎం ఎస్‌బీవై పథకం కింద 2 లక్షల రూపాయలు బీమా సాయం మంజూరు అయింది. సోమవారం స్థానిక యూనియన్ బ్యాంకులో మేనేజర్ శ్రీరంగం మృతి చెందిన జర్నలిస్టు భార్య కొత్తపల్లి నీలిమకు బీమా చెక్కును బ్యాంకులో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, జర్నలిస్టు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికను శుభ్రం చేయించండి

**- పంచాయతీ కార్యదర్శికు వినతిపత్రం అందజేత**

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని హిందూ స్మశాన వాటికను శుభ్రం చేయించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కొకుంట్ల రవి, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్ కోరారు. సోమవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారు కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిలో ముళ్లచెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో అడుగుతీసి అడుగు వేయాలంటేనే ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. స్మశాన వాటికకు వెళ్లే దారిలోనూ ఇరువైపుల ఇదే పరిస్థితి ఉందని త్వరలోనే విజయదశమి పండుగ రాబోతోందని ఆరోజు ప్రతిఒక్కరూ తమ పెద్దల సమాధులకు పూజలు చేయడం ఆనవాయితీ అని ఆరోజు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు.

## నేడు వైయస్సార్ వర్ధంతి వేడుకలకు తరలిరండి

అమరాపురం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



వైకాపా మండల అధ్యక్షుడు దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలోని వైయస్సార్ విగ్రహం వద్ద నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైకాపా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైకాపా అనుబంధ సంఘాలు, నూతన వైకాపా గ్రామపంచాయతీ కన్వీనర్లు సభ్యులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేవగానపల్లిలో పంచాయతీ ప్రీమియం లీగ్ పోటీలు

అమరాపురం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



విజేత తమ్మడేపల్లి టీం దృశ్యం

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామం నందు పంచాయతీ క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలను యువకులు నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలలో గ్రామపంచాయతీ పరిధిలోని 10 టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు ఈశ్వర్, రఘురాం గౌడ్, నవీన్ ,రమేష్, మంజు,రఘు, స్టూడియోహనుమంతు, సంతోష్ లుతెలిపారు. ఫైనల్ మ్యాచ్లో గౌడనకుంట,తమ్మడే పల్లి జట్లు నిలిచినట్లు నిర్ణీత ఆరు ఓవర్లలో మొదట బ్యాటింగ్ చేసిన గౌడనకుంట జట్టు 46 పరుగులు సాధించగా, అనంతరం బ్యాటింగ్ కు దిగిన తమ్మడేపల్లి జట్టు 47 పరుగులతో విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.రన్నర్ కప్పును గౌడనకుంట జట్టుకు విన్నర్ కప్పును తమ్మడేపల్లి జట్టుకు అందజేసినట్లు వారు తెలిపారు. బెస్ట్ బ్యాట్ మాన్ గా గౌడనకుంట దేవరాజ్, బెస్ట్ బౌలర్ తో పాటు మెన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా తమ్మడేపల్లి రాజేష్ కు షీల్డ్ అందజేశారు. తమ్ముడేపల్లి గ్రామపెద్దలు మరియు మాజీక్రికెటర్లుహనుమంతరాయ తదితరులు యువకులను అభినందించారు.

## చంద్రబాబు అంతటి మోసగాడు దేశంలో ఎక్కడా లేడు

**ప్రజలను ఎలా మోసం చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసు**

**కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకుపోదాం**

**కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య**

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య

చంద్రబాబుకు ప్రజలనుఎలా మోసం చేయాలో బాగా తెలుసునని, చంద్రబాబు అంతటి మోసగాడు దేశంలో ఎక్కడా లేరని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాల అమలు అరకొరగా చేసి ప్రజలను బురిడీ కొట్టించారని చంద్రబాబు మోసాలను ఇంటింటికి చేరేలా వైసీపీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేయాలని కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలోని రామాలయం వద్ద బాబుషూరిటీమోసం గ్యారంటీ, రీకాల్‌మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామరెడ్డి, జడ్పీచైర్మన్ బోయగిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి సీనియర్ నాయకులు ఉమామహేశ్వర నాయుడు విశిష్టఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ నాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీటవేసి ఎంతో ముందుచూపుతో జలయజ్ఞాన్ని మహాయజ్ఞంగా నిర్వహించి ప్రభుత్వనిర్మాణాలకు నడుంబిగించారని అందులో భాగంగానే శ్రీశైలం డ్యాం మల్యాలనుండి ఎత్తిపోతల ద్వారా జీడిపల్లి రిజర్వాయర్కు కృష్ణా జలాలను నడిపించుకుంటూ రావడానికికృషిచేశారని అన్నారు.కుప్పం నియోజకవర్గానికి కూడా కృష్ణ జలాలు తీర్చుకు వెళ్ళగలిగినారంటే అది వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముందు చూపే కారణమన్నారు. కుప్పంకు కృష్ణా జలాలను తీసుకువెళ్లామని చంకలు గుద్దుకుంటున్న టిడిపి నేతలు కళ్యాణ్ దుర్గం 114 చెరువులకు ఎందుకు సాగు నీరు ఇవ్వలేకపోతున్నారో వివరించాలని డిమాండ్ చేశారు.మద్యం షాపులు యజమానులు టిడిపి నేతలు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కళ్యాణి వైన్స్ పేరున అధిక ధరలతో మద్యం విక్రయాలను సాగిస్తున్నారని అసెంబ్లీ రౌడీలోని ఒక సీనును తలపిస్తోందని తలారి రంగయ్య ఆరోపించారు. రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఇంటికి తెలియచేసి రాబోయే ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు నాయకులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం అరకొరగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మండల కన్వీనర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటరమపల్లి గ్రామానికి చెందిన ఇరు వర్గాలపై కేసు నమోదు.....

**శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలే...**

**సిఐ బోయ శేఖర్ హెచ్చరిక.**

గోరంట్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ఇరు వర్గాలు ఘర్షణ పడుతున్న దృశ్యం.

పండుగను ఒక పండుగ సంబరంలా చేసుకునే సందర్భంలో పాత పగలన గుర్తుచేసుకుని నిమజ్జన వేడుకలను ఆసరాగా చేసుకుని ఘర్షణకు దిగిన వారిపై గోరంట్ల పోలీసులు ఉక్కు పాదం మోపి ఏకంగా 16 మందిపై కేసులున మోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. గోరంట్ల మండలంలోని వెంకట రమణ పల్లి పంచాయతీ కేంద్రంలో ఆదివారం రాత్రి గణపతి నిమజ్జన ఊరేగింపు సందర్భంగా గ్రామంలోని ఇరు వర్గాలు ఘర్షణపడి దాడి చేసుకున్న సంఘటనపై 16 మందిపై కేసు నమోదు చేసినట్లు గోరంట్ల సిఐ బోయశేఖర్ తెలిపారు. ఇందులో వడ్డెరసామాజికవర్గానికిచెందిన నాగరాజు, భాగ్యరాజు, రంగప్ప,నారాయణస్వామి, ఈశ్వరప్ప, రామాంజనమ్మ, రత్నమ్మ, సోమశేఖర్ లతోపాటు మరో వర్గానికి సంబంధించిన చౌడి రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, చాకలి అరవింద్, రాజేష్,మంజునాథ్, కవిత,పద్మ, హనుమంత్ రెడ్డి లపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని , పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని దాడులకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సిఐ ఘాటుగా హెచ్చరించారు.

## కారు బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

కనేకల్లు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త





కనేకల్ మండల పరిధిలోని ఎరుగుంట గ్రామం దగ్గర సమీపంలోని కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు సోమవారం రోజున సాయంత్రం బైక్ పైన బొమ్మనాల్ మండలంలోని ఏలింది గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు బైక్ పైన వెళుతున్న సందర్భంలో ఒక కారు బళ్లారి వైపు నుంచి కనేకల్ క్రాస్ వైపు వస్తుండగా ఢీకొనంది ఢీకొన్న వెంటనే బైకు మీద ఉన్న ఇద్దరు అన్నదమ్ములు తీవ్రంగా గాయ పడినట్లు ఎలంజి గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరిని ఆసుపత్రికి తరలించినట్లు సంఘటనలో ఉన్న సూరి కానిస్టేబుల్ తెలిపారు. వారి ఇద్దరి పరిస్థితి చాలా విషమంగా ఉందని ఇద్దరి కాళ్లు విరిగిపోయాయని అంబులెన్స్ లో వారిని కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ నాగమధు తెలిపారు. కనేకల్ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా డాక్టర్ మహేంద్ర వారిని పరీక్షించగా రామాంజనేయ అనే వ్యక్తి కాళ్లు తీవ్రంగా గాయపడ్డాయని అతని పరిస్థితి చాలా విషమంగా ఉందని అతని తక్షణమే బళ్ళారి కి పెద్ద హాస్పిటల్ కి తరలించారని మరొక వ్యక్తి ఎల్లప్ప అనే వ్యక్తి కూడా తీవ్రంగా ఉందని ఇక్కడే కనేకల్ ఆసుపత్రిలో అతనికి చికిత్స నిర్వహించారు అనంతరం అతనిని కూడా బళ్లారికి తరలించాలని డాక్టర్స్ తెలుపుతున్నారు.

## పేదలకు పెన్షన్ అందించడమే తెలుగుదేశం ధ్యేయం

అగళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపిపి తదితరులు

వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, పడకకే పరిమితమైన అంగవైకల్యులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేస్తున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి 5 ఏళ్ల సమయం తీసుకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి సంతకంలో 1000 రూపాయలు పెన్షన్ పెంచడంతోపాటు బకాయిలు అందించిన ఘనత చంద్రబాబుదని ఎంపిపి రేణుకా కామరాజు అన్నారు. పేదలకు సంక్షేమాన్ని అందించడంలో చంద్రబాబును మించిన వారు లేరని, అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ తిప్పేస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, నాయకులు హరీష్, మంజునాథ్, రామచంద్రప్ప, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి(కల్చరల్) , సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. సోమవారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రామ లక్ష్మమ్మ, 70 సం.లు (బెడ్ రిడెన్) రూ.15000/, వీరేష్(40 సం.లు ) రూ.15000/ (బెడ్ రిడెన్) లకు పెన్షన్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాసు, ఎంపిడిఓ నాగేశ్వర రెడ్డి, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రహారీగోడ నిర్మాణానికి చర్యలు

ధర్మవరం,సెప్టెంబర్1(ప్రభాతవార్త)



ఈద్గా ప్రహారిగోడ నిర్మాణానికి ముళ్లకంపలను, రాళ్లను తొలగిస్తున్న ముస్లీం సోదరులు

మండల పరిధిలోని పోతుకుంట గ్రామ సమీపంలోని ఈద్గా మైదానంలో ప్రహారీగోడ నిర్మాణానికి మదీనమసీదు ముతవల్లి నాగూర్ హుస్సేన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ఈద్గా మైదానంలో ముళ్లకంపలు, రాళ్లతో నిండిపోయింది. దీంతో నాగూరాస్సేన్తో పాటు ముస్లీం సోదరులు రీగల్ అమానుల్లా, ఇస్మాయిల్, సలీంబాషాలు ఎక్స్‌కవేటర్ సహాయంతో ముళ్లకంపలను, రాళ్లను తొలగించి ఈద్గామైదానానికి ప్రహారీగోడ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. నాగూర్ హుస్సేన్ మాట్లాడుతూ... ఈద్గామైదానంలో ముళ్లకంపచెట్లు, రాళ్ల ఏర్పడి దయనీయంగా,అధ్వాన్నంగా ఉండటాన్ని గుర్తించి శుభ్రం చేసి ప్రహారీగోడ నిర్మాణానికి ఏర్పాటుచేస్తున్నామన్నారు.

## పెన్షన్ సొమ్ముతో...నెలవారి జీవితానికి బెంగ లేదు

**-మాజీ కన్వీనర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ**

గోరంట్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో పెన్షన్లు అందచేస్తున్న దృశ్యం

వయోవృద్ధుల కనీస అవసరాలు గుర్తించిన కూటమి ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీ కోడికూత టైంకి వారి గుమ్మం ఎదుటే పింఛన్లు పంపిణీ చేస్తోందని తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, టిడిపి సీనియర్ నేత నిమ్మల శ్రీధర్‌లు అభిప్రాయపడ్డారు. సోమవారం ఉదయం గోరంట్ల పట్టణంలోని వడ్డీవారివీధి, బేతాళచర్చి, చౌడేశ్వరికాలనీ, పులేరురోడ్డు, సంతమార్కెట్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పింఛన్లు పంపిణీ తీరును వారు పరిశీలిస్తూ పంపిణీ కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. గోరంట్ల మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజాము నుండే పింఛన్ల పంపిణీ తీరును నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సోమశేఖర్, గిరిధర్‌గౌడ్, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు ,తదితరులు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లలో గత ప్రభుత్వం అనర్హులకు కట్టబెట్టిందని వాటికోసం క్షేత్రస్థాయిలో అధికారులు నోటీసులు ఇచ్చి వెరిఫికేషన్ చేశారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆ పింఛన్లు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. అలాగే శివాలయంకాలనీలో నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో మంత్రి సవితమ్మ సహకారంతో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, నాగేనాయక్, ఉమాశంకర్, కక్కల రఘునాథ్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, బొబ్బిలి రాము, బూత్ కన్వీనర్ మునిస్వామి, నిమ్మల కృష్ణమూర్తి, కట్ట నారాయణ, అజంతుల్లా, జయరాం, డీలర్ మల్లేష్, ఖలీమ్, కురువ మహేంద్ర, డీలర్ త్యాగరాజు, వాల్మీకి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన ఉరవకొండ ముస్లిం మైనార్టీలు**

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ముస్లిం మైనార్టీలతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిను ఉరవకొండ పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించి బీబీ జైనబ్బీ అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మైనార్టీలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఉరవకొండలో మైనార్టీల అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలను చేపడతామని ఆయన వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండకు చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నగర్‌లో అన్నదానం

కనేకల్లు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త



అన్నదానం నిర్వహిస్తున్న వినాయకుని నగర్ ప్రజలు

కనేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు వినాయక నగర్ నందు వినాయక సంఘం ఆధ్వర్యంలో ఐదవ రోజు శ్రీ వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉదయాన్నే గంగపూజ వివిధ అభిషేకాలు నిర్వహించారు. సందర్భంగా వందలాది మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పావగడలో ధర్మస్థల భక్తాభిమాని వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

పావగడ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ధర్మస్థల భక్తాభిమాని వేదిక నేతలు, భక్తాదులు

కర్ణాటక రాష్ట్రంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ధర్మస్థలంపై లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తూ హిందూ సనాతన ధర్మాన్ని అవమానించడాన్ని ఖండిస్తూ సోమవారం ధర్మస్థల భక్తాభిమాని వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక గురుభవన మైదానం నుంచి శని మహాత్మ సర్కిల్ వరకు చేరుకొని అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ర్యాలీలో హిందూ ధర్మాన్ని కాపాడుదాం హిందువులంతా ఒక్కటే నన్న నినాదాలతో ఐకమత్యాన్ని చాటారు. ధర్నాను ఉద్దేశించి ధర్మస్థల భక్తాభిమాని వేదిక నాయకులు మాట్లాడుతూ.. ఈ ర్యాలీ రాజకీయ పార్టీలకతీతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సనాతన హిందూ ధర్మంపై కొందరు ఆకతాయిలు అసత్య ప్రచారాలు చేస్తూ ధర్మస్థలానికి చెడ్డపేరు తెచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. 7 వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన ధర్మసలంపై అపప్రచారాలు చేయడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో మహిళలు, రైతుల అభివృద్ధి కోసం ధర్మస్థలం మండలి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధర్మస్థలంపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, జెడియస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.సి.అంజనప్ప, బిజెపి నాయకులు డాక్టర్ జి.వెంకట్రామయ్య, బిజెపి తాలూకా అధ్యక్షులు అశోక్, శ్రీరామసేన రామాంజి, విశ్వనాథ్, బలరామిరెడ్డి, కమల్ బాబు, వైఎన్ హుస కోటే ఉమేష్, నాగరాజు , మను మహేష్, శేఖర్, అల్కుందరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో దాదాపు 3, వేల మంది దాకా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా కళాశాల అధ్యక్షులు జన్మదిన వేడుకలు

అగళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కళాశాల అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

అగళి కెజిఎ గుప్తా కళాశాల అధ్యక్షులు డి.గోవిందప్పను కళాశాల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. పూలమాలలతో, మైసూరు టోపీ, పండ్లు దుశ్శాలువాతో సత్కరించారు. ఎప్పుడు కళాశాల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారని కళాశాల స్థాపకులు దివంగత కెజిఎ గుప్తా శిష్యులుగా పాఠశాల, కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ఉపాధ్యక్షులు కృష్ణప్ప, రవికుమార్, కోఆర్డినేటర్ శివప్ప, ట్రస్టు సభ్యులు రంగనాథప్ప, అక్బర్ అలీఖాన్, సత్యప్ప, అశోక్, ప్రిన్సిపాల్ రఘురామ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయాలంటే ఉద్యోగుల పాత్ర ముఖ్యం

**- ఎమ్మెల్యే హెచ్.వి వెంకటేష్**

పావగడ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయాలంటే ఉద్యోగుల పాత్ర ముఖ్యమని స్థానిక ఎమ్మెల్యే తుముల్ అధ్యక్షులు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్.వి వెంకటేష్ తెలిపారు. సోమవారం స్థానిక ఎస్ఎస్కె బయలురంగ మందిరంలో ఏర్పాటు చేసిన కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద గ్రహణ, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఐకమత్యంతో ఉండి తమ సమస్య ల పరిష్కారం కోసం పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఆరోగ్య సంజీవిని పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు రాజకీయ నాయకులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జపా నంద స్వామీజీ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షడక్షరి, తాలూకా అధ్యక్షుడు హెచ్.వి.రవికుమార్, శేఖర్, మారుతీష్, మధుగిరి ఏసి గూటూరు శివప్ప, తహశీల్దార్ వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కడుపు నింపిన అశోకుని కానుక

**టిడిపి మండల అధ్యక్షులు బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నారా లోకేష్ యువ సైన్యం రాష్ట్ర నేత పచ్చా అశోక్ జన్మదిన వేడుకలు**

**అనాధ ఆశ్రమంలో సేవ కార్యక్రమాలు.**

గోరంట్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



అనాధ ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న అశోక్

తెలుగుదేశం పార్టీ నాయకులు ఐటీ విభాగం పర్యవేక్షకులు, నారా లోకేష్ యువ సైన్యం రాష్ట్ర నేత పచ్చ అశోక్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక వేడుకలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాల కృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పఠనంలోని టిడిపి కార్యాలయంలో మండల పార్టీ శ్రేణుల సమక్షంలో ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి అశోకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, మరియు మాజీ సర్పంచ్ నరేష్, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, గుమ్మయ్య గారి పల్లి హరి, రుషభ దేవుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాష, రవీంద్ర నాయక్, వార్డు మెంబర్ లక్ష్మీ నాగరాజు, గిరిధర్ గౌడ్,అజంతుల్లా, కక్కల రఘునాథ్ రెడ్డి, కురుబ మల్లికార్జున తదితరులు అశోక్ పూలమాలవేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనాధ ఆశ్రమంలో సేవ కార్యక్రమాలు... పట్టణ సమీపంలోని చింతమానుపల్లి వద్ద గల మంజుల అనాధ ఆశ్రమంలో టిడిపి నేత అశోక్ జన్మదినాన్ని పురస్కరించుకొని అనాధలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టి తమ సేవా బావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అనాధల మధ్య జన్మదిన కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, గుమ్మయ్య గారి పల్లి ప్రకాష్, కాంగారెడ్డి పల్లి ఆది, వాల్మీకి సోమశేఖర్, ముని స్వామి, హేమ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ హ్యాండ్ క్రాఫ్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా సోమశేఖర్.

గోరంట్ల సెప్టెంబర్ 01 ప్రభాతవార్త



సోమశేఖర్ ( ఫైల్ ఫోటో)

గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గత పది సంవత్సరాలకు పైగా ఏకధాటిగా మండల కన్వీనర్ గా పనిచేసి తనకంటూ మండలంలో ఒక గుర్తింపు తెచ్చుకొని పార్టీకి సేవలు చేసిన పులేరు సోమశేఖర్ కు మంత్రి సవితమ్మ చొరవతో రాష్ట్రస్థాయి కమిటీలలో సోమశేఖర్ కు ఛాన్స్ లభించి రాష్ట్ర హ్యాండ్ క్రాఫ్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా ఎన్నిక కావడంపై పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లువెత్తింది.

